www.aksharadarbar.com
మంగళవారం 05, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :32 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ప్రపంచంలో తెలుగువారి ఖ్యాతి వ్యాప్తి

- భారతదేశానికే గర్వకారణం
- సంగారెడ్డి సభలో ప్రధాని మోడీ
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ది అవినీతి బంధమని ధ్వజం

4

ఎనిమిదేళ్లుగా తిష్ట!

డిప్యూటేషన్ పై వచ్చిన అధికారి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయంలో ఎనిమిదేళ్లుగా తిష్ట వేయటం విమర్శలకు భావిస్తుంది. ఐదేళ్ల గడువు పూర్తికాగానే తన మాతృ శాఖకు వెళ్లి పోవాల్సిన ఆయన ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకుని ఇక్కడే పాతుకపోవడం తీవ్ర చర్చనీయమైంది. హన్మకొండ కేంద్రంగా పని చేస్తున్న కుడా పరిధిలో హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాలు ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధితోపాటు మూడు జిల్లాల్లోని 18 మండలాలకు చెందిన 181 గ్రామాల్లో కుడా విస్తరించి ఉంది. కుడాలో నియామకమైన ఉద్యోగులు, అధికారులకు బదిలీలు లేవు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి పదవి విరమణ పొందే వరకు రెగ్యులర్ ఉద్యోగులు కూడాలోనే కొనసాగుతున్న పరిస్థితి. దీంతో కూడా అవినీతి, అక్రమాలకు కేరాఫ్ గా మారిందనే ఆరోపణలున్నాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులు, ఉద్యోగులపై ఫిర్యాదులెన్ని అందినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేని పరిస్థితి కుడాలో కొనసాగుతుంది. తమను ఏలాగు బదిలీ చేసే అవకాశం లేదనే ధీమాతో కుడాలోని ఉద్యోగులు, అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి అధికారులు, ఉద్యోగులను ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటేషన్ పై ఇతర వివిధ శాఖల నుంచి కుడాకు వస్తున్న అధికారులు కూడా ఇక్కడే తిష్ట వేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

2

- కుడాలో డిప్యూటేషన్ల పర్వం
- ఐదేళ్ల గడువు ముగిసినా కొనసాగుతున్న వైనం
- ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు
- పాతుకుపోయిన కార్యదర్శి మురళీధర్
- సర్కార్ తీరుపై విమర్శలు

బీఆర్ఎస్- బీఎస్పీ పొత్తు!

పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ

తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. మంగళవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను బీఎస్పీ రాష్ట్ర అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఇందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయి. – అక్షర దర్బార్, హైదరాబాద్:

అరూరి యూటర్న్..!

- మెత్తబడ్డ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే రమేశ్
- బీజేపీలో చేరాల్సి ఉన్నా.. అనూహ్య పరిణామాలతో క్యాన్సిల్
- బీఆర్ఎస్ లో కొనసాగేందుకు నిర్ణయం..
- వరంగల్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగే చాన్స్

2

కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్లు!

- బీఆర్ఎస్‌ను వీడి హస్తం పార్టీలో చేరిక
- స్వాగతం పలికిన కొండా దంపతులు
- ఊహాగానాలకు తెర..

3

జిగేల్‌మనేలా..

4

ముస్తాబైన వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం